# సమాధులు

రచన .
శ్రీ సి. హెచ్. సోమలింగం

ప్రొద్ది సాయంకాలం, చల్లటి గాలి వీస్తోంది. ఆ నీలి రంగులో ఆకాశం చూడటానికి చాలా ఇంపుగా వుంది. అది నాలుగురోడ్ల జంక్షను.రోడ్డుకు కుడిప్రక్కగా ఒక పూలతోట. అందులో రకరకాల పూల మొక్కలు; ఒక్కొక్కరకం ఒక్కొక్క ఆకారంలో నాటబడి వున్నయ్. ఒక ప్రక్కగా జాజిపాదు, అల్లి—బిల్లిగా అల్లుకొని, తన సువాసనలను, నలుదిక్కులకు వెదజల్లుతోంది...'ఆ తోట నానుకొని పెద్ద బంగళా వుంది. అది పూర్వకాలంలో కట్టబడినట్లు అక్కడక్కడ రాలిపోయిన భాగాలు, పెచ్చులు, అవుపిస్తున్నాయి... ప్రతిరోజూ సాయంకాలపు చల్లగాలికి కొంతమంది మనుష్యులు ఆ తోటలోనికి వస్తుంటారు...

అది సాయం సమయం. తోటలో ఒక ప్రక్కగా సిమ్మెంటు సోఫామీద కూర్చొని; తోటంతా కలయ చూస్తున్న, పాతికేళ్ళ యువకునిదృష్టి, అకస్మాత్తుగా, అతని ప్రక్కనే యున్న రెండు తెల్లని పాలరాతి సమాధులపై ప్రసరించాయి. అతడు ఆశ్చర్యంతో తన ప్రక్కనే యున్న తోటమాలి రంగన్నను పిలచి 'ఈ సమాధులెవరివి తాతా?' ఎంతకాలం నుంచి వున్నాయి అని అడిగాడు...

'సమాధులు' పేరు విన్న రంగన్న కంటిలో నీరు నిండుకున్నయ్. అలా వాటివైపు చూస్తూ క్షణకాలం వుండిపోయాడు...

'అదేమిటి; తాతా! అలా కంట తడిపెడతావ్; ఇంతకీ వాటి విశేషాలేమిటి!' అని అన్నాడాయువకుడు.

తాత గొంతుక బొంగురుపోయింది. అదా బాబూ! చాలా విషాధగాధ. ఆ సమాధులు చూస్తుంటే ఇప్పటికీ అటువంటి ప్రేమజీవులు వుంటారా! అనిపిస్తుంది బాబూ? అని అన్నాడా వృద్ధతోటమాలి...

ఆ యువకుడు కొంచెం వుత్సాహంతో ముందుకు జరిగి, 'ఆ ప్రేమజీవుల విషాదగాథ' నాకు కొంచెం వినిపించుతాతా' అన్నాడు...

రంగన్న పై గుడ్డతో కన్నీటిని తుడుచుకొని, ఆ యువకుని ప్రక్కనే కూర్చొని, 'అయితే విను బాబూ!' అని చెప్పడం మొదలుపెట్టాడు.

ఇది నలభై ఏళ్ళనాడు జరిగిన గాథ. ఆ కాలంలో జానకి రామయ్యగారంటే తెలియని వారెవరూ లేరు. ఆయన జమీందారీ చేస్తూ, అందరిచేత మంచివాడనిపించుకున్నారు. కానీ, అతను చాలా కోపిష్టి. ప్రక్కకు తిరిగి ఆ సమాధులవైపు చూస్తూ, చూసావా బాబూ! ఆయన కోపానికి, మొండి పట్టుదలకు, యౌవనంలో వున్న రెండు నిండు జీవాలు ఆహుతి అయిపోయాయి. అని అన్నాడు...ఆ యువకుడు ఆశ్చర్యంతో ఆ రెండు సమాధులవైపు కన్నార్పకుండా చూసాడు, వాటిమీద 'లక్ష్మి;...ప్రకాశం;' అన్న పేర్లు కొట్టొచ్చినట్లు అవుపించాయి. ఆ యువకుడు రంగన్నవైపు తిరిగి, వాళ్ళిద్దరూ లక్ష్మి, ప్రకాశంలు అన్నమాట. ఊఁ...చెప్పు తాతా! కథ మాంచి పట్టులో వుందే అని అన్నాడు.

రంగన్న చెప్పడం మొదలుపెట్టాడు. ఆ జమీందారు గారికి పిల్లలులేరు. ఒక్కడే కొడుకు. అతని పేరు ప్రకాశంబాబు. 'ప్చ్...పాపం;' ప్రకాశం బాబు దురదృష్టవంతుడు. రెండవఏటనే తల్లి చనిపోయింది. భార్యపోవడంతో జమీందారుగారికి మతిపోయినట్లయింది. నిస్సహాత ఆయనలో ఆవరించింది. వెనకా, ముందూ ఈ రెండేళ్ళ పసిపిల్లవాడు తప్ప ఆయనకెవరూ లేరు.

---

(71వ పేజీ తరువాయి)

పెరిగే జనాభా నరికట్టడం ప్రస్తుత ప్రతీవారి కర్తవ్యం!—జనాభా పెరుగుదలవల్ల అనేక సమస్యలు!—నిరుద్యోగ సమస్య లాటి వెన్నో!!...

పరిమిత సంతానం మీాకు ఆనందం, ఆరోగ్యం ఇస్తుంది!

పెళ్ళి వ్యాపారస్తుల బారినుంచి మిమ్ము రక్షిస్తుంది!!

కనుక, బాధ్యతగా, ఆధునిక పరికరాల సహాయంగొని, 'కుటుంబ నియంత్రణం' ఒక విధిగా, వ్రతంగా చేపట్టండి!—నాడే మన కభ్యుదయం!

ఒకనాడు జమీందారుగారు నన్ను పిలిచారు. నేను తోటపని వదలి, ఆయన బంగళాకి వెళ్ళాను. నేను వెళ్లేసరికి, పిల్లవాడు ఏడుస్తుంటే ఊరడిస్తున్నారు. నన్ను చూడగనే,...'రంగన్నా! కని, ముద్దు ముచ్చటలు చూడకుండా హాయిగా వెళ్ళిపోయింది. ఈ బాబును చూస్తూ కూర్చుంటే, నా జమీ వ్యవహారాలు కుంటుపడుతున్నాయి. ఇదిగో!...ఇలా చూడు; బాబును, పెంచి, పెద్దచేసే భాధ్యత, నీపై పెడుతున్నాను.' అని. ఆ రెండేళ్ళ పసికందును నా చేతిలో పెట్టారు. అని కన్నీరు తుడుచుకొని, మరల సమాధివైపు చూసాడు. '...ప్చ్...పాపం! అన్నాడా యువకుడు...'

ఇక్కడే, ఈ బంగళాలోనే పెంచి పెద్దవాడిని చేసాను. జమీందారుగారు అపుడపుడు వచ్చి కొడుకుని చూసి, మురిసిపోయేవారు. పెద్ద చదువులు చెప్పించాలని, అతని ఆశయం. ఆయన ఆశయానికి తగ్గట్టు, కొడుకును బి. ఏ. వరకు చెప్పించారు. కొడుకు పెద్దవాడవడంతో ఆయనకు వయసు మళ్ళింది. ఆయన జమీ వ్యవహారాలన్నీ కొడుక్కి వప్పగించి, ఆయన నిశ్చింతంగా కాలం గడుపుతున్నారు.

* * *

ప్రకాశం బాబు చాలా తెలివైనవాడు. జమీందారీ వ్యవహారాలలో చెయ్యిపెట్టిన నాటినుండి, వుత్సాహంగా ముందుకు వచ్చి, చురుకుగా పనిచేసేవాడు. ప్రకాశం, అంటే, ఈ చుట్టుపక్కల వున్నవాళ్ళందరికీ ఎంతో గౌరవం. శిస్తులు వసూలు చేసేటప్పుడు, ఎవరికీ కష్టం కలిగించక, సావకాశంగా వసూలు చేసి, అందరిలోను, మంచిపేరు తెచ్చుకొన్నాడు.

ఈ ఊరి ప్రక్కనే ఒక గ్రామం వుంది. అక్కడ శిస్తులు, జమీ వ్యవహారాలు, హెచ్చుగా వుంటాయి. ఒకనాడు, పనిమీద ప్రక్కగ్రామం వెళ్ళాడు అని, ఆగి, మళ్ళా సమాధులవైపు చూసాడు. అతని కళ్లు చెమర్చాయి. ఇక్కడే ప్రారంభమయింది బాబూ! అసలు కథ అని, మళ్ళీ చెప్పడం మొదలుపెట్టాడు.

ఆ వూరికెల్లా పేరుమోసిన మోతుబరి ఆసామీ, రంగస్వామి వున్నాడు. అతనంటే ఆవూరంతటికీ గౌరవం. ఆ గ్రామానికి పెద్దకూడాను. అతనికీ ఒక్క కూతురు లక్ష్మి తప్ప మరెవరూ లేరు. లక్ష్మి చాలా అందమైన పిల్ల. ఎంతో అణకువగ వుంటుంది.

'ప్రకాశం ఎపుడు క్యాంపుమీద అక్కడకు వెళ్ళినా, రంగస్వామి యింట్లోనే దిగేవాడు. ఎంతైనా జమీందారు కొడుకు కదా బాబూ! అందుచేత, అతనికి అన్ని సదుపాయాలు చేసి, ఏ లోటు రాకుండా చూసేవాడు; రంగస్వామి...'ఇక్కడే వుంది నాయనా అసలుసంగతి'

ఒకనాడు భోజన సమయంలో 'లక్ష్మి'ని చూడటం తటస్థించింది. ప్రతిరోజు కలుసుకొనేవాడు. అలా రాను, రాను; వారిద్దరి మధ్య 'ప్రేమ' లత, చిగురించింది. పెళ్ళి చేసుకోవడానికి కూడ నిశ్చయించుకొన్నారు. ఈ సంగతి ప్రకాశంబాబు నాకుచెప్పాడు. ఈ విషయం, నాన్నగారికి తెలియదు, తెలిసినతరువాత ఈ సంబంధం ఒప్పుకోరు. 'లక్ష్మి'ని తప్ప ఇక ఎవ్వరినీ పెళ్ళిచేసుకోను. లక్ష్మిని విడచి ఒక్కక్షణం వుండలేను. నువ్వే కలుగజేసుకొని, మా యిద్దరి మనసులను, నువ్వే కలపాలి తాతా!,,.అని చెప్పాడు.

నేను, అది మంచిపని కాదని మందలించాను. కాని, తన పట్టు విడువలేదు అని, కొంచెం సేపాగి, మరల, పెంచినప్రేమ కదా బాబూ! అందుకు సరే; అలాగే! అన్నాను. ప్రకాశం, ఆనందంతో వుషారుగా వెళ్ళిపోయాడు...

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!

ప్రసిద్ధిపొందిన

**"VICAWO"**

జంకాళమునూ-బెడ్ షీట్లనే ఎల్లప్పుడూ ఉపయోగించండి.

ఏజంట్లులేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

తయారించువారు:—

**VISALATCHI CARPET WORKS.**

P. B. No. 33 BHAVANI

(Via) Erode. S. Rly.

వీళ్ళ ప్రేమ సంగతి ఆ ఊరంతా పుకారు బయలుదేరింది. రంగస్వామి అగ్గయిపోయాడు. లక్ష్మిని పిలిచి, 'లక్ష్మీ'! ఈ పుకార్లు నిజమేనా; అని అడిగాడు.'...

లక్ష్మి చెప్పడానికి కొంచెం సందేహించింది. అవును నాన్నా!–అని జరిగిన సంగతి అంతా చెప్పేసింది'...

రంగస్వామి; కొంచెం విచారస్థాయిలో అన్నాడు. చూడమ్మా! వాళ్లు జమీందారులు. మనం సామాన్యులం ఎవరిదగ్గర ఎలా మసలుకోవాలో నీకింకా తెలియదు. ఇంకా చిన్నపిల్లవు. 'కాలుజారి, తప్పటడుగు వేస్తే అది జీవితంలో మాసిపోని, శాశ్వతమైన మచ్చగా వుండిపోతుంది. కాని, వాళ్ళ అంతస్థెక్కడ? మన అంతస్థెక్కడ? 'నక్కకీ నాగలోగానికీ వున్నంత తేడావుంది.' ఊహలతో కట్టిన, ఈ పేకమేడ ఎప్పటికైనా చిరుగాలికి కూలిపోయేదే కదా ఇక ప్రకాశంబాబును మరచిపో. నీకు తగిన యువకుడిని పెళ్ళిచేసుకొని సుఖంగా వుండు అని అన్నాడు...

'లక్ష్మి కంటిలో ధారాపాతంగా కన్నీరు కారసాగింది. గాద్గధికంగా, నాన్నా!...నిశ్చలమైన, మా ప్రేమను శంకిస్తున్నావా! ఆడది ఎల్లకాలం ఒక్కడికే మనసిస్తుంది. ఆయన లేందే నేను ఒక్కక్షణంకూడ బ్రతకలేను. నాన్నా!...అని, తండ్రి కాళ్ళమీదపడి భోరున ఏడ్చింది.'...

రంగస్వామి మనసు ద్రవించిపోయింది. పైగా ఒక్కగా నొక్క కూతురు. ఆ కూతురు విచారం చూడలేక, పైకి లేవదీస్తూ; అలాగే నమ్మా! నీయిష్టప్రకారమే చేస్తాను. అని, కూతురును ఊరడించాడు;...

లక్ష్మి, సంతోషంతో, కంటిలో నిలచిన కన్నీటిని, తుడుచుకొని, ప్రకాశంను, తలచుకొంటూ లోనికి వెళ్ళిపోయింది. అప్పటినుండి ప్రకాశం వస్తాడేమోనని, ప్రతిరోజూ ఎదురుచూసేది. కాని, ఫలితం శూన్యం. ప్రకాశం నాలుగు రోజులనుండి రావడం మానివేసాడు....

రంగన్న సాలోచనంగా సమాధులవైపు చూసాడు, తరువాత ఆ యువకునివైపు చూసి, వ్...బాబూ!... ఆ లక్ష్మి, సమంగా వేళకు తిండి తినడం మానివేసింది. ప్రకాశం బాబుకోసం తపిస్తూ ఎదురుచూసేది. పాపం!... ఆ అమాయకురాలికేం తెలుసు బాబూ!...ప్రకాశం బాబునుఅక్కడకు వెళ్లకుండా కట్టడిచేసారని;...

మీ...వ్యవసాయాభివృద్ధికి !!




Manufacturing: 1 H.P. To 20 H.P. Motors
1 H.P. To 10 H.P. Monoblock Setts.
Branch: 296, Thambu Chetty St., Madras-1
(Sole Distributors for Andhra Pradesh Except the Districts of Cudappa and Chittoor) M/s. Standard Commercial Corporation, Pitchiah Street, Labbipet, Vijayawada-2.
Chittoor Agents: M/s. Sivaraj Electricals.

ఇక్కడ వీరిద్దరి పుకారు సంగతి జమీందారుగారికి తెలిసింది. ఆయన కోపంతో మండిపడ్డారు. ఇల్లంతా, నానా చిందర వందరగా చేసారు. ఆయన కోపం చూస్తుంటే నాకే బెదురు పుట్టింది బాబూ!...కొంతసేపటికి ఆయన కోపం తగ్గిపోయింది. అప్పుడే ప్రకాశం యింట్లోకి వచ్చాడు. పైన వరండాలో 'ఈజీచేర్'లో కూర్చున్న జమీందారుగారు, పై మేడమీదకు వెళుతున్న ప్రకాశంను పిలిచారు...

ప్రకాశం బాబు, ఈవేళ ఏదో జరిగివుంటుందని అనుకొని, కొంచెం బెదురుతూ, తండ్రిదగ్గరకొచ్చాడు...,

తండ్రి కొంచెం సౌమ్యంగా అన్నాడు; చూడు బాబూ!...ఇంత చదువు చదివి, ఇంత జ్ఞానం సంపాదించి, జమీందారీ వృత్తిలో ఇన్ని గౌరవ మర్యాదలు పొందావు. ఈ చుట్టుపక్కలవారి గౌరవాభిమానాలను కూడ పొందావు. దీనికి కారణం, నీ మంచితనం, నీనిజాయితీ కారణంకాని, ఏం; లాభం! నీ భాధ్యతలను విస్మ

రించి ఆ లక్ష్మి వలలో పడ్డావు. చూడు బాబూ!...మన వంశ మర్యాద మంట గలపకు; మన అంతస్థెక్కడ; వాళ్ళ అంతస్థెక్కడ. జరిగిందేదో జరిగింది. జరిగిన విషయాలు మరచిపో అని అన్నారు....

ఈ మాటలు ప్రకాశంకు నాడి ములుకుల్లా తగిలాయి. తల తిరిగినంతపనయింది. ఇక ఆగలేకపోయాడు. నాన్నా!...మా యిద్దరిమధ్య అంతస్తులనీ, అడ్డుగోడలను నిలబెట్టి మమ్మల్ని వేరుచేస్తావా? ప్రేమకి, అంతస్థేమిటి? ఆదిహృదయంలో ఎపుడూ, పొంగి, నిండుగా ప్రవహిస్తుంటుంది. ప్రేమకి, అవరోధాలు, అడ్డుగోడలు, నిలబడవు. ఆమెను తప్ప, మరొకరిని వివాహము చేసుకోను. అంతేకాని, 'అంతస్తు' అనే పేరు చెప్పి నన్నాపకండి, నాన్నా!...అని అన్నాడు ఉద్రేకంగా...

తండ్రి కోపంతో మండిపోయాడు. ముఖం జేవురించింది. తీక్షణంగా చూస్తూ, ప్రకాశ్;...మంచిగా చెప్పాను. కాని, నీ మూర్ఖపు పట్టుదలతో నాప్రాణాలు విసిగించకు. ఇంత చదువు చదివావు. నీ చదువంతా ఏ గంగలో కలిసింది. నీకు ఆమాత్రం జ్ఞానం అయినా వుండక్కరలేదా! పరువు, మర్యాదలు మంటలో కలిసి పోతుంటే మనకెంత నామర్దా! మన వంశాన్ని మలినం చెయ్యకు. ఇంతకన్నా చెడుపేరు ఏంకావాలి! నామాట విను.. ఇంతకన్నా మన వంశంలోనే మంచి పిల్లను చేసుకో. వంశ మర్యాద పోకుండా కాపాడుకో. ఇక వెళ్ళు...అని తండ్రి అన్నాడు....

మరల ఒకసారి సమాధులవైపు చూసాడు రంగన్న. చూసావా బాబూ! ఆ జమీందారు ఎంత కఠినంగా ప్రవర్తించారో అని అన్నాడు.

ప్రకాశం, ఈ మాటలు విని నిర్విణ్ణుడయిపోయాడు. తను ఇక ఏం చెప్పినా, వినేటట్లు లేరని, ఆయనమాటకు ఎదురు చెప్పలేక, అక్కడనుంచి వెళ్ళిపోయాడు. అందుకు తగ్గట్టుగా, కొడుక్కి సంబంధం చూసారు. తండ్రి చేసినపనికి నిలువుగా కృంగిపోయాడు. పిచ్చివాడిలా తయారయ్యాడు. వేళకి తిండి తినక చిక్కిపోయాడు. అప్పటినుంచి మనోవ్యాధి పట్టుకుంది, అపుడపుడు 'లక్ష్మి'...'లక్ష్మి'... అని పలవరింపులు వస్తుండేవి....

కొడుకు పరిస్థితి చూసి, జమీందారుగారు భయపడ్డారు. బాబును, డాక్టరుగారికి చూపించారు. డాక్టరుగారు ప్రయత్నిస్తానన్నారు. కాని, అతని మనోవ్యాధి అంతకంతకు హెచ్చయిపోయింది. అని చెప్పి రంగన్న కన్నీరు తుడుచుకొన్నాడు!........

బాబూ! ఇరవైనాలుగుగంటలూ, అతనిదగ్గరేవుండి, కావలసినవన్నీ యిస్తూ, జాగ్రత్తగా చూస్తుండేవాడని బాబూ!...అని అన్నాడు.

మనమేం చేస్తాం తాతా! అంతా దైవసంకల్పం. అని అన్నాడాయువకుడు.

* * *

రంగన్న అన్నాడు...పరిస్థితులు విషమించాయి. ఆ రోజున జమీందారుగారు బాలుని, చూసి చిన్నపిల్లవాడిలా బావురుమన్నాడు. నేను అదే తగ్గిపోతుందని పూరడించాను. ఎప్పటిలాగునే డాక్టరుగారు వచ్చి బాబును పరీక్షించి, 'మనోవ్యాధి పట్టుకుంది. ఇక దానికి విరుగుడు లేదు. మహా, అయితే, అయిదారుగంటలు బ్రతుకుతాడు' అని పెదవివిరిచారు...

జమీందారుగారికి దుఃఖం ఆగలేదు. కన్నులలో నీరు నిండాయి. డాక్టరుగారి రెండు చేతులు పట్టుకొని, డాక్టరుగారూ! నా బాబును ఎలాగైనా రక్షించాలి... ఎంత డబ్బైనాసరే; వెనుకాడకండి. అని ఆయన రెండు చేతులు పట్టుకొని, ప్రాధేయపడ్డారు ..

'ఆయన, దుఃఖం చూడలేక, డాక్టరుగారికి కూడ కంటిలో నీళ్లు తిరిగాయి. జానకి రామయ్యగారూ! నేను చెయ్యవలసినదంతా చేసాను కాని, ఫలితం లేక పోయింది. నా శాయశక్తులా ప్రయత్నించాను...విధి నిర్ణయాన్ని ఎవరు తప్పించగలరు. మన ప్రాణాలు మన చేతిలో వున్నాయా? జానకి రామయ్యగారూ!...అని అన్నారు డాక్టరుగారు...

డాక్టరుగారు చెప్పినమాటలకు నాకు దుఃఖం ఆగింది కాదు బాబూ...ఎటువంటి మహరాజుకు, ఎలాంటి గతి పట్టిందో చూడు బాబూ! అని ఆగి మరలఅన్నాడు. రంగన్న మేమంతా అక్కడే వున్నాము, అపుడే తెలివి వచ్చింది ప్రకాశం బాబుకి... అందరినీ చూసాడు... నీరసంగా 'లక్ష్మి...' అని పలికాడు. ఆ పిలుపు మా గుండెల్ని చీల్చివేసింది...

డాక్టరుగారు ఆశ్చర్యపోయారు. జమీందారుగారి వైపు చూసారు. జమీందారుగారు, జరిగినదంతా చెప్పి,

చాలా క్రూరంగా ప్రవర్తించినందుకు చాలా పశ్చాత్తాప పడ్డారు. బాబు ముఖంలోకి చూసాను, అందరి ముఖాలలోను, భయాందోళనలు ద్యోతకమవుతున్నయ్. బాబు, మరల కళ్లు తెరచి, లక్ష్మీ...అని నీర్సంగా పలికాడు. ఆ మాట నూతిలో నుండి, వచ్చినట్లుంది. అపుడు డాక్టరుగారు అర్థం చేసుకొన్నారు. ఆయన నన్ను పిలిచి, రెండెడ్లబండి తీసుకెళ్ళి, బాబు పరిస్థితి చెప్పి, అర్జంటుగా లక్ష్మిని తీసుకురా; అని నన్ను పంపారు. నేను బండిని తీసుకొని వెళ్ళాను. పరిస్థితిఅంతా లక్ష్మికి చెప్పాను... నా మాటలు విన్న 'లక్ష్మి' నిశ్చేష్టురాలై పోయింది. అక్కడే కూలబడిపోయింది. రంగస్వామి కూడ దుఃఖం ఆపుకోలేకపోయాడు...అతను, 'పదమ్మా! అవతల, ప్రాణ ప్రమాదంలో వుంటే ఇంకా, ఆలస్యం ఎందుకు?' అని, బండిలో ఎక్కారు. నేను నేరుగా జమీందారుగారి యింటికి తీసుకొచ్చాను...

లక్ష్మి ఒక్క అంగలున, ప్రకాశంబాబు దగ్గరకెళ్ళింది. ప్రకాశం తలెత్తి లక్ష్మినిచూసాడు. నీరసంగా 'లక్ష్మి'అని పిలిచి కళ్ళు మూసుకున్నాడు. అంతే;... ఇక మరి మాటలేదు...అదే ఆఖరి మాట...లక్ష్మి ప్రకాశం ముఖం త్రిప్పి చూసింది...ప్ర...కా...ష్... అంటూ కుప్పగా కూలిపోయింది. గుండె పగిలి అక్కడే ఆ శవంమీదే ప్రాణాలు విడిచింది.

ప్స్!...పాపం!...విధివ్రాతను ఎవరు తప్పించుకోగలరు. అని అన్నారు డాక్టరుగారు.

'జమీందారుగారు కొడుకుపై మమత చంపుకోలేక, అతని జ్ఞాపకార్థం వారిద్దరి శవాలను యిక్కడే భూస్థాపితం చేసారు. 'ఈ పాలరాతి సమాధులు వారి, పవిత్ర ప్రేమను, లోకానికి చాటుతూంటాయి.' 'ఇది ఆ పవిత్ర ప్రేమజీవుల సమాధులే బాబూ?' అని కన్నీటిని తుడుచుకుంటూ ముగించాడు; రంగన్న;

కథంతా శాంతంగా విన్న ఆ యువకునికళ్లు చెమ్మగిల్లాయి. ప్రక్కనున్న చెట్టునుండి కొన్ని పువ్వులుకోసి, ఆ పాలరాతి సమాధులపై వుంచి నమస్కరించాడు. తలెత్తి ఆకాశంవైపు చూసాడు. ఆకాశాన్ని చీకటి తెరలు కమ్ముకుంటున్నాయి.'...

చీకటి పడుతోంది. ఈ రోజున మంచి విషాధగాధను వినిపించావు. నే వెళ్ళొస్తాను; తాతా, అని లేచాడు...

తోటమాలి రంగన్న అతనిని గేటువరకు సాగనంపి జాగ్రత్తగ వెళ్లు, బాబూ!...అని గేటు మూసాడు...

# రతనాల మాటలు!!

* కళకు ఏకైక శత్రువు—అజ్ఞానం.

—బెన్ జాన్సన్

* శబ్దాలు లేని కవితవంటిది—చిత్రలేఖనం.

—హోరస్

* తన జీవితాన్నే కళామయంగా చేసుకొన్నవాడే మహోన్నత కళాకారుడు.

—థారో

* సత్యంవైపు మనల్ని తీసుకెళ్ళే ప్రశస్త మార్గాలు—కష్టాలు.

—బైరన్

* కల్పన, జ్ఞానంకన్న మహత్వపూర్ణమైనది.

—అయిన్ స్టీన్

* ఆత్మకు నేత్రం—కల్పన.

—జూబర్ట్

* గాఢ తమస్సులో 'రేపు' నిహితమైవుంది.

—కీట్సు

* సురక్షితంగా వున్నప్పుడే పిరికివాడు భయపడతాడు.

—గటె

* తర్కమే చట్టానికి జీవితం.

—సర్ ఎడ్వర్డ్ కోక్

* అప్పుడప్పుడు చట్టం నిద్రాలీనమవుతుంది, మరణించదు.

—లోక్

* ఆత్మను పతనోన్ముఖం చేయడానికి మూడే మార్గాలు—కామాతురత, క్రోధం, మోహం. అంచేత ఈ మూడే పరిత్యజించవలసినవి.

—గీత

* ఆత్మలోని ఒక నూలుపోగు—క్రోధం.

—ఫులర్

—సేకరణ అనువాదం. ''చిత్రభాను''